



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 10 సెప్టెంబర్ 2025


# పంచాయతీ అధికారులు మౌనం

## : పల్లె ప్రకృతి వనంలో సమాధి నిలయంగా మార్పు



**కంది మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రానికి కూత వేటు దూరంలో కంది పంచాయతీ పరిధిలో ఉన్న పల్లె ప్రకృతి వనం ఇప్పుడు అనధికారిక సమాధుల నిలయంగా మారిపోతున్నది. ఇటీవల



మిగతా 2 లో..

## హాస్టల్ ప్రహరీ గోడ కూలి
# విద్యార్థులకు గాయాలు

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..**

.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మునిపల్లి మండలం లింగంపల్లి లోని గురుకుల పాఠశాల లో ప్రమాదవశాత్తు హాస్టల్ గోడ కూలి ముగ్గురు విద్యార్థులు స్వల్పంగా గాయపడిన ఘటన ప్రదేశాన్ని



మిగతా 2 లో..

## ఈ నెల13 న జాతీయ మెగా
ఈ నెల13 న జాతీయ మెగా
## లోక్ అదాలత్ లోక్ అదాలత్

8 లో..

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయంలో అద్భుత ఫలితాలు

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన
# జిల్లా కలెక్టర్

## గురుకుల పాఠశాల పాత డార్మెటరీ బ్లాకు కూలిన ఘటనలో విద్యార్థులు సురక్షితం

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**

–జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటిన లింగంపల్లి పాఠశాలకు చేరిన కలెక్టర్ పాఠశాలలో చేపట్టిన ఎస్ డి ఆర్ హెచ్



మిగతా 2 లో..

## ప్రొహిబిటెడ్ స్థలంలో వైన్స్ దుకాణం
# వెలా "మణి"

## ఆబ్కారి శాఖ అధికారుల మౌనం
## గౌడ కులస్తుల ఆవేదన




మిగతా 2 లో..

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

న్యూస్ సంగారెడ్డి జిల్లా కంది మండల పరిధిలోని 617 సర్వే నంబర్ భూమి ప్రస్తుతం ప్రభుత్వ భూమిగా నమోదు అయి ప్రొహిబిటెడ్ స్థలంగా మారి ఉన్నప్పటికీ, అక్కడ గౌడ సంఘానికి



## పేదలకు ఇచ్చిన భూములు.
# పరిశ్రమలకు అమ్మకాలు?

## అసైన్మెంట్ భూములపై పేదల ఆవేదన"



2 లో..

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



(మొదటి పేజీ తరువాయి..)

బృందం సహాయక చర్యలను పర్యవేక్షణ రూ.7 కోట్లతో నూతన భవనం నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలుప్రమాదకరమైన భవనాల వైపు విద్యార్థులు వెళ్లకుండా కౌన్సిలింగ్ అందుబాటులో ఉన్న సురక్షితమైన గదుల్లో తరగతులు, హాస్టల్ ఏర్పాటు.మునిపల్లి మండలం లోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ యొక్క పాత డార్మిటరీ బ్లాక్ , మంగళవారం మధ్యాహ్నం కూలిన ఘటనలో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన కలెక్టర్ లింగంపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎస్ డి ఆర్ హెచ్ బృందం చేపట్టిన సహాయక చర్యలను కలెక్టర్ పర్యవేక్షించారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మునిపల్లి మండలం, లింగంపల్లి గురుకుల పాఠశాలలో 1984లో నిర్మించిన పాత హాస్టల్ భవనంలో మంగళవారం మధ్యాహ్నం గోడ కూలిన ఘటన చోటుచేసుకుంది . విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ ప్రావిణ్య హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు సుమారు 601 మంది విద్యార్థులు చదువుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులంతా తరగతి గదిలో ఉండడంతో, పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ఆ సమయంలో హాస్టల్ భవనం పక్కగా వెళుతున్న ముగ్గురు విద్యార్థులు ఈ ఘటనలో స్వల్పంగా గాయాలయ్యాయని , వారికీ జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఎస్డిఆర్ఎఫ్ బృందం కూలిన మట్టి తోలగింపు మట్టి శిఖరాల కింద ఉన్న విద్యార్థుల ట్రంకు బాక్సులు వ్యక్తిగత సామాగ్రిని సురక్షితంగా బయటకు తీస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రమాదకరమైన శిథిలావస్థకు చేరిన భవనాల వద్దకు వెళ్లకుండా కౌన్సిలింగ్ కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు విద్యార్థులకు తాత్కాలికంగా వసతికి ఇలాంటి ఇబ్బందులు లేవని అందుబాటులో ఉన్న తరగతి గదులు, హాస్టల్ గదుల్లో తాత్కాలిక వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ శాఖ (ఈ ఈ డబ్ల్యూ ఐ డి సి) అధికారులు సంఘటనా స్థలంలో పాడైన భవనాలను కూల్చివేయడం , వినియోగించటానికి వీలుగా వుండే గదులకు తక్షణ మరమ్మతులు చేపట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు . రాత్రి సమయంలో పనులు కొనసాగేందుకు తాత్కాలికంగా లైటింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవన నిర్మాణం కోసం రూ .7 కోట్లతో ప్రభుత్వానికి ఆమోదం కోసం ప్రతి పనులకు సమర్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ప్రస్తుతం పాఠశాలల్లో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు లేవని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.



# పేదలకు ఇచ్చిన భూములు. పరిశ్రమలకు అమ్మకాలు?

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరి ధిలోని తొగర్ పల్లి శివారులోని ప్రభుత్వ అసైన్మెంట్ భూములను 418 సర్వేనెంబర్ లోని 44 ఎకరాల భూమిని పేదలకు ఇళ్ల పట్టాల కోసం 2014 ముందు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుండి తీసుకొని 80 గజాల చొప్పున పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసింది 2014 తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి వాటిని మార్చి 121 గజాల ప్లాట్లన అరువులకు అందజేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదు సంవత్సరాలు పెండింగ్లో పెట్టి 2018లో మళ్ళీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కాలయాపన చేసి ఎఫ్ సి ఐ గోదాములకు ఆ భూములను ప్రతిపాదనలు సిద్ధం చేసి వదిలేశారు 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ వాటి అన్నిటిని క్యాన్సల్ చేస్తూ ప్రైవేట్ పరిశ్రమకు టి జి ఐ ఐ సి ద్వారా అప్పజెప్పింది ఆ పరిశ్రమ భూమి పూజ కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది ఆ భూములు కోల్పోయిన రైతులకు మాత్రం ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేరు మహ్మదాపూర్లో 311 ఎకరాల అసైన్డ్ భూమి అమ్మకానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారంకొండాపూర్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామం, సర్వే నం.22లోని 311 ఎకరాల అసైన్ భూములు ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో ప్రైవేట్ పరిశ్రమలకు అమ్మేందుకు ద్వారా అమ్మ ఎందకు సిద్ధపడినమునిదేవునిపల్లి మునిదేవునిపల్లి శివారులోని 92 సర్వే నంబరులో 293 ఎకరాలు కూడా అమ్మకానికి నోటిఫికేషన్ రావడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.పేదలకు జీవనోపాధి కోసం ఇచ్చిన భూములే ఇప్పుడు వారి కళ్ల ముందే పరిశ్రమలకు వెళ్ళిపోతున్నాయనే బాధలో ఉన్నారు.గత ప్రస్తుత ప్రభుత్వాలే మధ్యవర్తులుఏ ప్రభుత్వం వచ్చినా “అభివృద్ధి” పేరుతో అసైన్ భూములే బలి అవుతున్నాయి.పేద రైతు తన భూమిని అమ్మాలంటే చట్టాలు అడ్డం వస్తాయి.కానీ ప్రభుత్వాలు మాత్రం పెద్ద పెద్ద పరిశ్రమలకు ఈ భూములను మధ్యవర్తుల్లా అమ్మేస్తున్నాయి.ఆ భూముల ద్వారా వచ్చిన డబ్బును అభివృద్ధి కోసం వాడుతున్నామని చెప్పినా, నిజంగా పేదలకు ఏం లాభమో తెలియడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**ఇదేనా ఇందిరమ్మ పేదరిక నిర్మూలన?**

ఒకప్పుడు ఇందిరమ్మ కాలంలో భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జీవనాధారం కోసం భూములు ఇచ్చారు.కానీ నేటి ప్రభుత్వాలు ఆ భూములనే అమ్మేసి ప్రైవేట్ కంపెనీలకు బహుమతుల్లా ఇస్తున్నాయి.‘దళిత బంధు ఇస్తాం%ొ% కోటీశ్వరులు చేస్తాం సంక్షేమ పథకాలతో ఆదుకుంటాం ” అంటూ రాజకీయాలు చేసినా, వాస్తవానికి దళితులు, బీసీలు, మైనార్టీలు పరిశ్రమల్లో సీఈవో లుగా కనిపించడం లేదు.

**రాజకీయ నాయకుల వ్యూహాలు పేదలే బలి**

పార్టీలు మారినా నాయకుల మాట మాత్రం ఒకటే “పేదల అభివృద్ధి”.

**అయితే వాస్తవం?**

రైతుల భూములు పోతున్నాయి, అసైన్మెంట్ లబ్ధిదారులు భూములు లేకుండా తిరుగుతున్నారు. నాయకులు మాత్రం ఢిల్లీ నుండి గల్లీ వరకు పవర్ పాలిటిక్స్లో బిజీగా ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

**విశ్లేషకుల హెచ్చరిక**

“ప్రజలు ఇప్పటికైనా ప్రభుత్వాలు మనకు ఏమిస్తున్నాయి? మన నుంచి ఏమి లాక్కుంటున్నాయి? అని గమనించి సరైన నిర్ణయం తీసుకోకపోతే,భవిష్యత్తులో అసైన్మెంట్ భూములు. ప్రభుత్వ భూములు అనే పదమే లేకుండా పోతుందని విశ్లేషకుల వివరణ

## పంచాయతీ అధికారులు మౌనం

(మొదటి పేజీ తరువాయి..)



కొంతమంది యువకులు సరదాగా ప్రకృతి వనంలో కూర్చోవడానికి వెళ్లినప్పుడు ఆకస్మాత్తుగా సమాధులు కనపడడంతో తీవ్ర ఆశ్చర్యానికి గురయ్యారు.చెట్లు నరికేయడం ద్వారా వచ్చిన ఖాళీ స్థలాన్ని పరిశీలించగా, అక్కడ అనేక సమాధులు ఉన్నట్లు తెలిసింది.అనుమానం కలిగిన యువకులు దగ్గరలో ఉన్న బోర్డులను పరిశీలించగా అది పల్లె ప్రకృతి వనం అని నిర్ధారించారు.సమాధులు ఎలా అక్కడికి వచ్చాయి? ఎందుకు ప్రకృతి వనం భాగంగా ఉన్న ప్రదేశంలో వాటిని ఏర్పాటు చేశారు? అనే అనేక ప్రశ్నలు వెళ్ళు వెతుతున్నాయిదీనిపై సమాచారానికి కంది మండల అధికారులను సంప్రదించినా ఎవరూ స్పందించడం లేదు.ప్రజలు తీవ్ర ఆవేదనతో గళం చాటుతున్నారు.పల్లె ప్రకృతి వనం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి, సమాధులు దానికి వ్యతిరేకమని మండల ప్రజలు, పర్యావరణ కార్యకర్తలు వాదిస్తున్నారు.ఇలాంటి అనుమానాస్పద ఘటనలను గమనించి , జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇంకా వ్యవస్థాపిత చర్యలు తీసుకోవడం లేని పరిస్థితి పెరిగితే సమస్య మరింత తీవ్రతరం అవుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

## ప్రొహిబిటెడ్ స్థలంలో వైన్స్ దుకాణం చెలా“మణి”

(మొదటి పేజీ తరువాయి..)

గౌడ్ తీవ్ర ఆవేదనతో తెలిపారు.

గ్రామస్థులు వివరించినట్లు, ఈ విషయం సంబంధిత అధికారులకు అనేకసారి కంప్లైంట్గా అందజేశప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని, తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.పాంత రెవెన్యూ అధికారి కూడా అక్కడ చుట్టూ తిరిగినా, ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు.అదేవిధంగా, ఈ అక్రమ వైన్స్ దుకాణం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఒకరే అర్జిస్తూ లబ్ధి పొందుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు “మూడు సంవత్సరాల క్రితం గౌడ కులస్తులకు సమానంగా ఈ భూమి కేటాయించినప్పటికీ, ప్రస్తుతానికి ప్రభుత్వ భూమిగా మారిన తర్వాత అధికారులు సాకులు చెప్పి తప్పించుకుంటున్నారు.”గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోకుండా తిరిగి వస్తున్నారని, నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం ప్రధాన సమస్యగా నిలిచింది.“ప్రొహిబిటెడ్ స్థలంలో వైన్స్ దుకాణం ఎలా నిర్వహించబడుతోంది?” అనే ప్రశ్నకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానమూ లభించటం లేదు.అంతేకాకుండా, 617 సర్వే నంబర్ ఉన్న భూమిని గౌడ సంఘానికి చెందినదిగా గుర్తించి ప్రభుత్వ రికార్డ్స్ నుండి తొలగించి, పట్టా మార్పు చేయాలని వారు ముఖ్య అభ్యర్థనగా పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే వైన్స్ దుకాణాన్ని నిషేధించి భూమిని సరైన పద్ధతిలో సరిచేయకపోతే, గ్రామస్థులు తగిన ప్రతిఘటన చర్యలు చేపడతామని గౌడ కులస్తులు హెచ్చరించారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారిపోవడంతో, పేద ప్రజల జీవితాంత భద్రత, వాతావరణ పరిరక్షణ పరంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల నుండి డిమాండ్ విరివిగా వినిపిస్తోంది.

## హాస్టల్ ప్రహరీ గోడ కూలి విద్యార్థులకు గాయాలు

(మొదటి పేజీ తరువాయి..)

పరిశీలించారు. జరిగిన ఘటన పై అధికారులతో మంత్రి చర్చించారు. హాస్టల్ లోని మిగిలిన భవనాల స్టాండర్డ్స్ ను పరిశీలించి ఉపయోగానికి పనికిరాని వాటిని బ్లాక్ చేసి నివేదిక సమర్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆర్ %డ% బి అధికారులను ఆదేశించారు . హాస్టల్ గోడ కూలి స్వల్పం గా గాయపడిన ముగ్గురు (3) విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని హాస్టల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల విద్యార్థుల క్లాస్ లు యధావిధిగా కొనసాగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశించారు .

# దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే



**కొల్చారం మేజర్ న్యూస్......**

కుల్చారం మండల కేంద్రంలో గురుపూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల విద్యాధికారి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో 33 మంది ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసచారి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని మంచి చెడు రెండింటిని చెప్పి వారిని సన్మార్గంలో పెట్టి బాధ్యత గురువులదని అన్నారు కొల్చారం మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మాట్లాడుతూ కొల్చారం మండలంలో ఎంతోమంది ఉత్తమ గురువులు ఉన్నారని పాఠశాలలను అద్భుతంగా నిర్వహిస్తున్నారని విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి బోధన జరుపుతున్నారని ప్రశంసించారు ప్రభుత్వ ఫలాలను పేద బడుగు బలహీన వర్గాలు చదువుకునే పాఠశాలలు ప్రతి ఒక్కరికి అందే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రయత్నం చేయాలని అన్నారు అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేట ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని అన్నారు కొంగోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వరం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు కొల్చారం మండలం ప్రధానోపాధ్యాయురాలు రేవతి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళా ఉపాధ్యాయులు రాణిస్తున్నారని వారికి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యనగండ్ల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల పాఠ్యాంశాలు కాకుండా కోకరికులర్ ఆక్టివిటీస్ కి చక్కగా నిర్వహించి విద్యార్థుల ఉన్నతికి దోహదపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు మండల వనరుల కేంద్రం సిబ్బంది మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు



**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రజాకవిగా పేరు పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు జయంతిని తూప్రాన్ ఆర్ డి ఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి కాళోజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో స్వాతంత్ర సమరయోధుడు కాలోజి నారాయణరావు జయంతిని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు,ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆయన తెలంగాణ భాషకు అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రసంగించారు.కాళోజీ గారు 1914 సెప్టెంబర్ 9న కర్ణాటకలోని బీజాపూర్ జిల్లాలోని రట్టిహల్లి గ్రామంలో జన్మించారని , వారు తెలుగు, ఉర్దూ , హిందీ మరియు మరాఠీ భాషలలో కవిత్వం రాశారని,వారికి 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ అందుకున్నారని, మరియు వారి జన్మదినన్నే తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా గౌరవించిందని తెలియ జేశారు.అలాగే కాళోజీ గారు ఆనాటి ఆంధ్ర మహాసభ కార్యకలాపాల్లో , సత్యాగ్రహం , ఉస్మానియా విశ్వవిద్యాలయ వందేమాతరం, గ్రంథాలయ ఉద్యమాలలో పాల్గొని ఆనాటి నిజాం పాలనలో జైలు శిక్ష అనుభవించారనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ రెవెన్యూ సిబ్బంది, అలాగే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్, దుర్గయ్య, మధు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## యూరియా కోసం రాస్తారోకో ధర్నా

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రైతులు యూరియా కోసం పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు, ధర్నా లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, అలాగే పోలీసులు నశించాలి అంటూ నినాదాలు మారుమోగాయి ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం అంటూ కాంగ్రెస్ పార్టీ, పోలీసులు నశించాలంటూ నినాదాలు చేశారు, సుమారు రెండు గంటలపాటు వాహనాలు రాకపోకలు నిలిచిపోగా ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని రైతులను నచ్చజెప్పి ధర్నాలో కూసున్న రైతులను యూరియా ఇప్పిస్తామని పోలీసులు రైతులకు చెప్పడంతో ధర్నాను విరమించారు,



## కాళోజిని ఆదర్శంగా తీసుకోవాలి.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ప్రజాకవి కాళోజిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని హవేళి ఘణపూర్ మండల విద్యాధికారి మధుమోహన్ అన్నారు.హవెలిఘనపూర్ కూచన్ పల్లి పాఠశాలలో తెలుగు భాషా పండిత ఉపాధ్యాయులతో కలసి మండల విద్యాధికారి మదన్మోహన్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కాళోజి మన తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటారని కొనియాడారు.ప్రజల గొంతుకగా జీవితాంతం బతికిన కాళోజీ ఎప్పటికీ చిరస్మరణీయుడే అని అన్నారు.భాష రెండు విధాలుగా ఉంటుందని,ఒకటి బడి పలుకుల భాష,రెండోది పలుకుబడుల భాష, పలుకుబడుల భాష కావాలని చెప్పిన తెలంగాణ వైతాళికుడు కాళోజీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, సత్యనారాయణ, ఎల్లయ్య, ఉంద్రాళ్ళ రాజేశం, నరేష్ చారి, నల్ల అశోక్, శశికుమార్, రాజు, యాదగిరి, శ్రీనివాస్, రామానుజ, ఉపాధ్యాయురాలు,పద్మావతి, శ్రీలత, గిరిజ, సరిత, ఎల్లమ్మ పాల్గొన్నారు.

# షీ టీమ్‌పై అవగాహన



**తూప్రాన్ మేజర్ న్యూస్**

మనోరహాబాద్ మండలంలోని రామయంపల్లి గ్రామంలో ఇండస్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమం ద్వారా మహిళా ఉద్యోగులకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం అందించడానికి అవసరమైన అంశాలపై అవగాహన కల్పించాము. ఇందులో ముఖ్యంగా:వర్క్‌ప్లేస్ హరాస్మెంట్ నివారణ మరియు ఫిర్యాదు పరిష్కార విధానాలు,షీ టీమ్ పాత్ర మరియు అందించే సేవలు,సైబర్ నేరాలు మరియు నివారణ చర్యల గురించి వివరించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళా సిబ్బందిలో నమ్మకం పెంపొందించడంతో పాటు, సమయానుకూలంగా ఫిర్యాదులు చేయడం, రక్షణ చర్యలు తీసుకోవడం వంటి విషయాలపై ప్రాధాన్యతను వివరించాము. ఈ కార్యక్రమంలో మనోరహాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబర్ 13 వరకు అన్ని కోర్టు ప్రాంగణంలలో

**తూప్రాన్: మేజర్ న్యూస్**

రాజీయే మార్గమే రాజా మార్గం అని జాతీయ లోక్ అదాలత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13 వరకు అన్ని కోర్టు ప్రాంగణంలలో లోక్ అదాలత్ నిర్వహించి ఇరువర్గాల మధ్య సంధి కుదిరించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించనున్నట్లు తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ అధికారి తెలిపారు. భూ తగాదాలు, క్రిమినల్ కేసులు, విద్యుత్ కేసులు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న అన్ని రకాల కేసులు రాజీ పడి పరిష్కరించకుంటే మానసిక ప్రశాంతత లభించి డబ్బు, సమయం ఆదా అవుతుందని అన్నారు. అందుకే ప్రజల సౌకర్యార్థం గొప్ప అవకాశం ను లోక్ అదాలత్ ద్వార కల్పిస్తున్నట్లు తెలిపారు.

## పాముకాటుతో మహిళ మృతి

**చేగుంట:: మేజర్ న్యూస్**



పాముకాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మాసాయిపేటలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన స్టేషన్ బలమని సోమవారం రాత్రి భోజనం చేసి పడుకుంది. ఈ క్రమంలో రాత్రి ఏదో గుర్తు తెలియని పాము ఎడమ చేతికి కాటు వేయగా, గుర్తించిన బాలమణి (52) కుటుంబ సభ్యులకు తెలుపగా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. మృతురాలి ఉన్న కుమారుడైన శరత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పూత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించి,దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

**చేగుంట::మేజర్ న్యూస్**

విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన చేగుంట మండలం చిత్తోజు పల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన తలారి గోవర్ధన్ తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ వైరు సరి చేస్తున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ షాక్ తగిలి గోవర్ధన్ (35 )అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని,శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోజురోజుకూ పెరిగిపోతున్న కుక్కలు బెడతా

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్న కుక్కల కారణంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకునే వారు లేరని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గుంపులుగా తిరుగుతున్న కుక్కలతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపిఈ కుక్కల నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# కాళోజి జయంతి వేడుకలు

## కవికి నివాళులర్పించిన జిల్లా అధికారులు



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

.కళ, సాహిత్యం, సామాజిక న్యాయం కోసం కాళోజి చూపిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని, డి ఆర్ ఓ పద్మజారాణి అన్నారు .వెనుకబడినతరగతుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ రాణి కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా డిఆర్ఓ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి కాళోజి తెలుగు సాహిత్యాన్ని కొత్త దిశగా మలిచారని, కాళోజి రచనలు ప్రజలకు చైతన్యం నింపాయని తెలిపారు. ఆయన జీవితం సాదాసీదాగా ఉన్నా ఆయన ఆలోచనలు మహత్తరమని,కాళోజి మాటలు ప్రజల మనసులను కదిలించే శక్తి కలిగినవని అన్నారు. కవిత్వాన్ని ప్రజల సమస్యలతో మేళవించి సాహిత్యాన్ని ఒక ఉద్యమంగా మార్చిన వ్యక్తి కాళోజి మాత్రమేనని వివరించారు. సాహిత్యం తరతరాలను చైతన్యపరుస్తుందని, ఆలోచనలు ఈనాటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. కవిత్వం కేవలం సాహిత్యానికే పరిమితం కాకుండా, సమాజ మార్పుకు దారితీసే మార్గదర్శక శక్తిగా ఉన్నదని పేర్కొన్నారు. కళ, సాహిత్యం, సామాజిక న్యాయం కోసం కాళోజి చూపిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు,యువత కాళోజి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడినతరగతుల శాఖ అధికారి జగదీష్ , అధికారులు, సిబ్బంది, సాహితీ ప్రేమికులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహార్ ఉప్పు వినోద్‌కు సన్మానం

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్.**



బొడ్మెట్ పల్లి గ్రామ లింగాయత్ సమాజం అధ్యక్షులుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఉప్పు వినోద్ ఉపాధ్యక్షుడు గా పట్లోళ్ల సాయి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి గా ముద్దాపురం నాగప్ప వారిని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహార్ మరియు ఆకులపల్లి పాపయ్య మాజీ సర్పంచ్ టేక్మాల్ శాలువతో సన్మానించారు బోద్మట్ పల్లి గ్రామ అధ్యక్షుడు శంకరప్ప మరియు భూపాల్ తదితరులు పాల్గొన్నారు

# పేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**రామాయంపేట మేజర్ న్యూస్**

వార్షిక తనిఖీలలో మంగళవారం రామాయంపేట్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ సందర్శించారు.

ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూవిధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి శుక్రవారం తెలియజేయాలని తెలిపారు.విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని, అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు, అవార్డులు అందజేస్తామని చెప్పారు.పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసరాలను, సిబ్బంది బ్యారక్స్‌ను పరిశీలించి పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు.సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి, రికార్డులను ఆన్లైన్‌లో అప్డేట్ చేయాలని, CCTNS లో కేసు వివరాలు పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా CCTNS-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, TS-COP, HRMS, e-Sakshi, Tech Datum, I-RAD Darpan, CEIR Portal, Portable Fingerprint Devices, Body-worn Cameras వంటి సాఫ్ట్‌వేర్‌లపై పట్టు సాధించి, నేరాల నియంత్రణలో సమర్థవంతంగా పని చేయాలని సిబ్బందిని ఆదేశించారు.స్టేషన్ రికార్డులలో పార్ట్ 1%-%5 పెండింగ్ లేకుండా చూసుకోవాలని, లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించాలని చెప్పారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహించాలని, బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ తనిఖీ చేయాలని ఆదేశించారు.డయల్ 100 కాల్స్‌కి త్వరితగతిన స్పందించాలని సూచించారు.

స్టేషన్ పరిధిలోని రౌడీలు, సస్పెక్టులు, హిస్టరీ షీటర్లపై నిఘా ఉంచి, వారి కదలికలను గమనించి రికార్డుల్లో నమోదు చేయాలని అన్నారు. నేరల నియంత్రణలో భాగంగా పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట్ సీఐ శ్రీ. వెంకట రాజా గౌడ్ గారు మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ. సందీప్ రెడ్డి గారు మరియు ఎసై శ్రీ బాల్ రాజ్ గారు మరియు సిబ్బంది ఉన్నారు.



## డంప్ యార్డ్ తరలించాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు గాంధీనగర్ డంపు యార్డును మరో చోటికి తరలించాలని జిన్నారం తాసిల్దార్ దేవదాస్ కు కాలనీవాసులు మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ సమస్యతో ప్రజలు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రజా ఆరోగ్యానికి అధికారులు పెద్దపీటవేసి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. ఇప్పటికే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యను వివరించినట్లు పేర్కొన్నారు. మరో చోటుకు తరలించడమే తప్ప వేరే పరిష్కార మార్గం లేదని అధికారులను విన్నవించారు. తమ మొరను ఆలకించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పి.చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ రత్నం ,గాంధీనగర్ కాలనీవాసులు, పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీటీసీ యాదగిరి జన్మదిన వేడుకలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ యాదగిరి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన జన్మదిన వేడుకల్లో యాదగిరి కేక్ కట్ చేశారు. యాదగిరి గౌడ్కు మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మాజీ ఎంపీటీసీ యాదగిరి గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రత్నం, నాయకులు ,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణి

**జిన్నారం మేజర్ న్యూస్:**

ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చెసిన నిత్యావసర వస్తువుల కిట్లను కాంగ్రెస్ తాజా మాజీ కౌన్సిలర్ పి.సంతోషా లక్ష్మారెడ్డి లక్ష్మీ నగర్ కాలనీ వాసులకు పంపిణీ చేసారు.ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ పరిధిలో నివాసం ఉంటున్న 298 కుటుంబాలకు సుమారు ఒక లక్ష 20వేల రూపాయల విలువైన నిత్యావసర వస్తువుల కిట్లను తాజా మాజీ కౌన్సిలర్ పి. సంతోషా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పంపిణి చేసారు.ఈ సందర్బంగా పి.సంతోషా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆశ్రి సొసైటీ ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులలో వరుసగా 9 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగాక ఒక సంప్రదాయంగా కొనసాగుతోందన్నారు.ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అదే భక్తి%-%భావంతో 9 రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో ఆశ్రి సొసైటీ ఫౌండర్స్ ప్రపూర్ణ రెడ్డి, రామ్‌కిశోర్ రెడ్డి,నిశాంత్ రెడ్డి,స్థానిక ప్రజలు హాజరైయ్యారు.



# అభివృద్ధికి నోచుకోని సంగారెడ్డి మండలం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

అభివృద్ధికి నోచుకోని సంగారెడ్డి మండలం లోని గ్రామాలలో నెలకొన్న సమస్యలు పట్టించుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో యాదగిరి రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మండలంలో ఉన్న గ్రామాలలో అనేక సమస్యలు ఉన్న ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు మురికి కాలువలు, వీధిలైట్లు, బ్లీచింగ్ పౌడర్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు వర్షాకాలం వస్తే మురికి కాలువ నిండిపోయి ఇండ్లల్లోకి నీళ్లు వస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు వర్షాల వల్ల పిచ్చి మొక్కలు విపరీతంగా లేవడంతో అనేక గ్రామంలో డెంగీ మలేరియా రోగాలు వస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణం కొన్ని గ్రామాలలో తాగడానికి కూడా మంచినీళ్లు సరిగా రావడం లేదని అన్నారు ఇలా ఉంటే మరి అధికారులు ఏం చేస్తున్నారని అన్నారు మురికి కాలువలు గ్రామాలలో తీయక మురికి కాలువలు నిండి దోమలు వస్తున్నాయి వీధిలైట్లు కూడా గ్రామాలలో సరిగ్గా లేవు ఉన్న పనిచేయడం లేదు వర్షాలు విపరీతంగా పడి దోమలు వస్తున్నాయి బీజింగ్ పౌడర్ దోమల మందు కొట్టడం లేదని అన్నారు మురికి కాలువలు నిండిపోయి పందులు వస్తున్న పట్టించుకోవడం లేదని అన్నారు కొన్ని గ్రామాలలో వర్షాల వల్ల రోడ్లు చెడిపోయినాయి చెడిపోయిన రోడ్లను మరమ్మత్తులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని ఆయన ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి, శ్రీనివాస్ కే, మహేష్ , సిపిఎం నాయకులు శివ, మురళి, విట్టల్ శంకర్, సత్తయ్య, సుధాకర్, పెంటయ్య రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# మిల్లెట్ ఫుడ్ అలవర్చుకోవాలి





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ సోసైటీ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భరత్ ఆధ్వర్యంలో కొల్లూరి సత్తయ్య జన్మదిన సందర్భంగా పేదలకు బువ్వబండి ద్వారా మిల్లెట్ ఫుడ్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, కవి, రచయిత డాక్టర్ పసునూరి రవీందర్,పుర ప్రముఖుల చేతుల మీదుగా బువ్వబండి ద్వారా మిల్లెట్ ఫుడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. ప్రపంచం పర్యావరణ కాలుష్యంతో ప్రమాధంలో పడిందని, పీల్చే గాలితో పాటు తినే ఆహారం కూడా కలుషితమై ప్రాణసంకటంగా మారిందన్నారు. ప్రతీ మనిషి మిల్లెట్ ఆహారాన్ని తీసుకోవాలని, ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన సూచించారు. ప్రముఖ కవి రచయిత డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ.. కొల్లూరి ఎడ్యుకేషన్ సోసైటీ ద్వారా ఎందరో పేద విద్యార్థులకు మెరుగైన ఇంగ్లీషు విద్యను అందించటంతో పాటు పూలే, అంబేద్కర్ బావజాల వ్యాప్తికి కృషి చేస్తున్న కొల్లూరి సత్తయ్య సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా కొల్లూరి సత్తయ్య మాట్లాడుతూ.. తాను జీవించినంత కాలం పేదల ఆకలి తీర్చే మిల్లెట్ బువ్వబండి కొనసాగిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా కాళోజీ జయంతి

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



కాలాన్ని ఆయుధంగా మార్చుకొని తన కవిత్వం రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు అని కోహిర్ మండల తహసీల్దార్ సుప్రియ, డిప్యూటీ తహసీల్దార్ వర ప్రసాద్ అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణ రావు 111వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాళోజీ రావు స్ఫూర్తితో ముందుకు నడువాలని సూచించారు. రచనలతో ప్రజలను జాగృతం చేసిన గొప్ప కవి గుర్తు చేశారు. బ్రతుకు ఇచ్చిన భాష తెలంగాణ యాస పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. ..లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని చింత ప్రభాకర్ మండిపడ్డారు ...రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు... సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు..గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటి? అని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారని విమర్శించారు. గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదు... పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు ఇప్పటికైనా కండ్లు తెరువాలని నిర్లక్ష్య మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకోవాలని తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలల నుంచి పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు కార్మికులకు జీతాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి కార్మికులకు జీతాలు పెండింగ్లో ఉండటం వలన ఏ విధంగా జీవనం సాగిస్తారని ఆయన ప్రశ్నించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమన్నారు. చాలీచాలని జీతాలు రాకపోవడంతో కార్మికులు అప్పులు చేసుకొనే జీవనం సాగిస్తున్న పరిస్థితి ఉందన్నారు. మున్సిపల్ కార్మికులు చట్టపరమైన సౌకర్యాలు కూడా కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు జీతాలు సకాలంలో రాని ఎడల జరగబోయే పరిణామాలకు మున్సిపల్ అధికారుల బాధ్యత వహించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ఏ అంజయ్య, శ్రీనివాస్, సిహెచ్ %ఝుష్ట్రవంష్ట్ర% నర్సింలు, కృష్ణ, రవికుమార్ అమృత్ రావ్ నగేష్ రుక్కమ్మ మొగులమ్మ సంతోష అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు

## అధికారుల సహకారం అభినందనీయం

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిసేందుకు కృషి చేసిన మున్సిపల్, పోలీస్, విద్యుత్, వైద్య, ప్రింట్ పాత్రికేయ మిత్రులకు, ఎలక్ట్రానిక్ మీడియా , మున్సిపల్ అధికారులు, సిబ్బందికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి మున్సిపల్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండప ఏర్పాట్ల దగ్గర నుంచి గణపతి నిమజ్జనం కార్యక్రమం వరకు ఆయా శాఖల అధికారులు అందించిన సేవలను కొనియాడారు. కాగా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన చివరి రెండు రోజులు నిద్రహారాలు మాని అధికారులు, సిబ్బంది బృందాలు క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించడం ద్వారానే గణేష్ నవరాత్రులు పారిశ్రామిక వాడలో ప్రశాంతంగా ముగిశాయని సంతోషం వ్యక్తం చేశారు. సంయమనంతో ఆయా శాఖల అధికారులకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులను సైతం ఆయన అభినందించారు.

# ఘనంగా ఫోటో ఎక్స్పో గోడ పత్రిక ఆవిష్కరణ



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెలలో నిర్వహించబోయే ఫోటో ఎక్స్పో ఆవిష్కరణ ను టి జి ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ మరియు మండల అధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో.. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి పుట్టి బాలరాజు, కుటుంబ భరోసా జిల్లా ఇన్చార్జ్ సాయి మరియు పట్టణ కోశాధికారి మురళి, సీనియర్ ఫోటోగ్రాఫర్లు అప్ప ప్రభాకర్, గోపాల్, సురేష్, యాదగిరి, లక్ష్మణ్, రవికాంత్, మరియు కొండాపూర్ మండలం ఆధ్వర్యంలో అధ్యక్షులు కర్ణం నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది అలాగే జిల్లాలోని నాలుగు డివిజన్లో మరియు పట్టణాలు మండలాలలో ఘనంగా గోడ పత్రిక ఆవిష్కరణను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ గారు తెలియజేయడం జరిగింది. జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున ఫోటోగ్రాఫర్ల పండుగ కు విచ్చేసి మన వృత్తిలో వచ్చే కొత్త కొత్త మార్పు చేర్పులను, ఎక్స్పోకు వచ్చి, తిలకించి, తమ యొక్క నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియజేయడం జరిగింది..

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలాలు మరియు గ్రామాలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కుస్నూర్ గ్రామ మాజీ సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు ఆగస్టు నెలలో కురిసిన అకాల భారీ వర్షం కారణంగా కుస్నూర్ గ్రామ వద్ద ఉన్న బ్రిడ్జి వర్షానికి పూర్తిగా దెబ్బతిని వర్షానికి బ్రిడ్జి కోతకు గురి కావడంతో కుస్నూర్ మరియు రాఘవపూర్ గ్రామాలకు రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు దీంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకుపోగా వెంటనే నూతన బ్రిడ్జి నిర్మాణానికి 5.50 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది రాయికోడ్ కుష్నూర్ రాఘవపూర్ మార్గంలో గ్రామం వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాంతో ప్రజలకు ఎలాంటి రాకపోకలకు ఇబ్బందులు ఉండవని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు బ్రిడ్జి మంజూరు చేసినందుకు కుస్నూర్ మంత్రి గారికి గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ సతీష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ఆదర్శ కాలనీగా అవతరించిన సీతారామపురం



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని సీతారామపురం కాలనీ అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సీతారామపురం కాలనీవాసులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అందరూ కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం బల్దియా అధికారులతో కలిసి కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... సీతారామపురం కాలనీకి ఆదర్శ బిరుదు, ఆధునిక సదుపాయాలతో ఆదర్శ రూపంలో సీతారామపురం కాలనీకి అన్ని ఏర్పాట్లు సిద్ధం, పచ్చదనంతో ప్రకాశించే ఆదర్శ కాలనీగా సీతారామపురం, స్వచ్ఛత శాంతి ఐక్యతకు నిలయం సీతారామపురం, ప్రతి ఇంటి ముందు చెట్లు నాటే కార్యక్రమాన్ని అమలు చేయాలి, వీధులన్నీ ఎల్ఈడి లైట్లు తో వెలిగించి ఆధునిక వాతావరణం గా మార్చాలి, ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి, ప్రధానంగా సిసి రోడ్లు అంతర్గత మురుగునీటి కాలువలు పార్కుల అభివృద్ధికి వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ సురేష్ ను ఆదేశించారు. పైన పేర్కొన్న అభివృద్ధి పనులు అన్నింటిని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. లో వోల్టేజ్ సమస్య ఎదురు కాకుండా వెంటనే నూతన ట్రాన్స్ఫార్మర్లు బిగించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియ అధికారులు కాలనీ సంక్షేమం సంఘం ప్రతినిధులు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**




గురువులు విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే నిజమైన శిల్పులని, వారి సేవ సమాజానికి అమూల్యమైనవని ముఖ్య అతిథి లయన్ ఇ. వి. రమణ అన్నారు. డా. సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవము సందర్భముగా లయన్స్ క్లబ్ ఆప్ అమీన్ పూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమములో ముఖ్య అతిథి రీజియన్ చైర్మన్ ఇ వి. రమణ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. క్లబ్ అధ్యక్షులు కే. నాగరాజు అధ్యక్షతన ప్రోగ్రామ్మింగ్ చైర్మన్స్ లయన్స్ పట్నం సురేందర్, మంగళపర్తి రామక్రిష్ణ ప్రసాద్ ల సౌజన్యముతో బృందావన్ టీచర్స్ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ నందు 12 గురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమములో క్లబ్ కార్యదర్శి కే. సిద్దిరాములు, కోశాధికారి కరుణాకర్ రెడ్డి సభ్యులు లయన్స్ పి. రామనర్సింహా రెడ్డి, వెంకటేశం, రమేష్, రమాకాంత్, నాగభూషణం, లింగం, రాజేందర్, సోమకృష్ణ, మహేందర్ రెడ్డి, వెంకటరమణ, రమణాచార్యులు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన రిజర్వాయర్ ఏర్పాట్ కు సర్వం సిద్ధం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము కృష్ణ బృందావన్ కాలనీలో నూతనంగా నిర్మించిన నూతన రిజర్వాయర్ ప్రారంభోత్సవనికి సర్వం సిద్ధం చేశారు. 10 వ తేదీన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం, చేయుటకు సర్వం సిద్ధం చేశామని, డిజిఎం చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా బిజిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. బంధం కొమ్ము, కృష్ణ బృందావన్ కాలనీల ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో కొత్త రిజర్వాయర్ ప్రారంభం కు సిద్ధంగా ఉంది అని ఆయన తెలిపారు. ఈ రిజర్వాయర్ ద్వారా కాలనీ ప్రజలకు తాగునీటి సమస్యల పరిష్కారం కానుంది. నీటినిల్వ సామర్థ్యం తో పాటు శుభ్రమైన నీటి సరఫరా కోసం ప్రత్యేక చర్యలు చేపట్టమని ఆయన తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రిజర్వాయర్ నిర్మాణం జరిపినట్లు ఆయన తెలిపారు. అలాగే కాలనీవాసుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపల్లి లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరిని విద్యార్థులు ఘనంగా సన్మానం చేసిన తరువాత గురువుల ఆశీర్వాదాలను పొందారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, కల్పనా, ఉష, స్వరూప, శ్రీవిద్య, శైలజ, సుభాష్ రావు, గంధం మల్లికార్జున్, ఆశ్రఫ్ అలీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నందీశ్వర విగ్రహానికి దాతలు విరాళం

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్ర సమీపంలోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి విరాళాలు కొనసాగుతున్నాయి. ఆలయంలోని నందీశ్వర విగ్రహానికి నగరంలోని లాల్బజార్ కు చెందిన ప్రవీణ్ గౌడ్, నందీష్ లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లక్ష 50వేల రూపాయలను మంగళవారం ఫోన్ పే ద్వారా ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. దాతల సహకారానికి ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి హెచ్ఎం ప్రేమావతి, ఉపాధ్యాయులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రేమావతి మాట్లాడుతూ...తెలంగాణ వైతాళికుడిగా కాలోజీ నారాయణరావు తన రచనలతో ప్రజలను జాగృతం చేసిన గొప్ప ప్రజాకవి అని కొనియాడారు. నేటి విద్యార్థులు కాలోజీ నారాయణరావు జీవిత చరిత్రను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మొగిలి మాల, సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం



**మునిపల్లి మేజర్ న్యూస్ :**

అక్రమంగా తరలిస్తున్న 250 క్వింటాల రేషన్ బియ్యాన్ని మునిపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రం విజయ వాడ నుంచి గుజరాత్ కు అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద మునిపల్లి పోలీసులు వాహనాల తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఓ లారీని %ఖూా%56 5735 గల తనిఖీ చేయగా అందులో ఎలాంటి పత్రాలు లేకుండా 250క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పట్టు బడిన 250 క్వింటాళ్ల రేషన్ బియ్యం తోపాటు లారీ ని సీజ్ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సదరు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

ఘనంగా కాలోజీ జయంతి

## కాళోజీ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలి

**సంగారెడ్డి మేజర్ న్యూస్**

స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన తెలంగాణ సాంస్కృతిక సౌరభం, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా మంగళవారం జడ్పీహెచ్ఎస్ కల్పగూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిక నృత్యాలు చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ కాళోజీ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని,తెలంగాణ భాషను కాపాడు కోవాలని అన్నారు. ఉపాధ్యాయులు నారాయణ, మధుసూదన్, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, విరాజ్ రెడ్డి, వీర రెడ్డి, కమల్ జీత్ కౌర్,హామీద బేగం, ప్రవీణ్ కుమార్, తెజెందర్ సింగ్, రాహుల్ విద్యార్థులు పాల్గొన్నారు!

# 10-రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో %-% బేటీ పడావో కార్యక్రమం లో భాగంగా 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఇష్ట జూనియర్ కళాశాల, సంగారెడ్డి లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ యాక్ట్, పోక్సో యాక్ట్ వంటి బాలల రక్షణ చట్టాల ప్రాముఖ్యతను వివరించారు.సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా ప్రభావాలు గురించి అవగాహన పెంచి, బాధ్యతాయుతంగా టెక్నాలజీ వినియోగించుకోవాలని సూచిం చారు. మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరించి, అలాంటి అలవాట్లను దూరం పెట్టాలని సూచించారు.టీనేజ్‌లో ఎదురయ్యే ఆకర్షణలు, మానసిక ఒత్తిళ్లు వంటి సమస్యలను సకాలంలో పరిష్కరించుకోవాలని, కౌన్సెలింగ్ సేవలు వినియోగించుకోవాలని సలహా ఇచ్చారు.విద్యార్థులు తమ కెరీర్ లక్ష్యాలు స్పష్టంగా సెట్ చేసుకొని క్రమశిక్షణ, కష్టపడి చదవడం ద్వారా విజయాన్ని సాధించాలని ప్రేరేపించారు.పిల్లల వివాహ నిషేధ చట్టం, మహిళల రక్షణ చట్టాలు గురించి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, అవగాహన శిబిరాలు, 1098 చైల్డ్‌లైన్ సహాయ సేవలు వంటి కార్యక్రమాలను వినియోగించుకోవాలని విద్యార్థులను కోరారు.లింగ సమానత్వం, మహిళా సాధికారత సమాజ అభివృద్ధికి కీలకమని గుర్తుచేశారు.కార్యక్రమం అనంతరం అధికారులు, విద్యార్థులు "సెల్ఫీ ఫోటో బూత్" లో పాల్గొన్నారు. అదే విధంగా మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేసి, యువత ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు కట్టుబడి ఉండాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇష్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్, ఎస్సై నర్సింలు, ఎక్సిబిషన్ ఎస్సై దిలీప్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపాలిటీలో దాదాపు 40 వేలమంది జనాభా నివసిస్తున్న తరుణంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు ఇవ్వకుండా ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని మున్సిపాలిటీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ˇత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బోరంచ మరియు పెద్దారెడ్డిపేట్ పంపు హౌస్ లో నుండి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి రోజుకు దాదాపు 15 లక్షల లీటర్ల త్రాగునీటిని అందించే వారిని. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దారెడ్డిపేట్ నుండి అడిషనల్ గా పైప్లైన్లు వేపించి మున్సిపాలిటీకి త్రాగునీరు అందించారు.కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దారెడ్డిపేట్ పంప్ హౌస్ నుండి త్రాగునీరు రావడం నిలిపివేశారు.వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు రావడంలేదని దీనికి కారణం ఈ అసమర్ధత ప్రభుత్వం ఈ నాయకుడు అని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఉచితంగా కొత్త నల్ల కలెక్షన్లు ఏర్పాటు చేసి వారికి రోజు త్రాగునీరు అందించే వారిని కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త నల్ల కలెక్షన్ ఇవ్వడానికి సుమారు 5000ల రూపాయల టాక్స్ వసూలు చేస్తున్నారని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ పాలకులు నిద్రలేచి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీరు తక్షణమే స్పందించి మున్సిపాలిటీ ప్రజలకు త్రాగునీరు అందించకపోతే మున్సిపల్ ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నాయకత్వంలో భారీ పోరాటానికి దిగుతుందని నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, సతీష్ దేశ్ముఖ్ పిలుపునిచ్చారు.

# అగ్రికల్చర్ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను కలిసిన రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ను, రాయికోడ్ మునిపల్లి రెండు మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా మంగళవారం నాడు కలవడం జరిగింది తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఫోరం సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం చైర్మన్ సుధాకర్ రెడ్డి గారికి అభినందించి మంత్రి తుమ్మల శాలువాతో సన్మానించడం జరిగింది




## చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చెప్పాలి.

### జిల్లా విద్యాధికారి రాధా కిషన్.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



పాఠశాల క్రీడల సమైక్య (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు మంగళవారం మెదక్ జిల్లా కేంద్రం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఇందులో 14 రకాల విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు.క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శరీరంగా దృఢత్వనికి తోడ్పడుతుందని అన్నారు.ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉన్నత విద్యలు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రశంస పత్రాన్ని అందించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ..జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటు చేశామని అన్నారు.ఈ క్రీడలు ఈ నెల 19 వ తేదీ వరకు జరగనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్జీఫ్ కార్యదర్శి నాగరాజు, పీఈటీల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస్, మాధవరెడ్డి, సరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల13 న జాతీయ మెగా లోక్ అదాలత్

### లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

### మెదక్ జిల్లా డి.వి.శ్రీనివాసరావు



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఈ నెల 13న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా డి.వి. శ్రీనివాసరావు మంగళవారం ఒక ఎస్పీ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.రాజీ మార్గమే రాజమార్గం, కక్షలతో ఎటువంటి లాభం లేదని , కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని అన్నారు. రాజీ పడితే ఇరువురూ గెలుస్తారు, కొట్టుకుంటే ఒకరే గెలుస్తారని అని పేర్కొన్నారు .జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులు వేగంగా పరిష్కారం కానున్నాయని ఆయన తెలిపారు. వీటిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ పరమైన వివాదాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నచిన్న దొంగతనాలు, వైవాహిక సమస్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు,చెక్ బౌన్స్ తదితర కేసులు ఉన్నాయని అన్నారు.స్టేషన్ హౌస్ ఆఫీసర్ లు, కోర్ట్ కానిస్టేబుళ్లు సంబంధిత సిబ్బంది ఈ కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలని,రాజీ పడేలా అవగాహన కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. దీనివల్ల ఇరువర్గాలకూ తక్కువ సమయంలో న్యాయం లభించి, పరస్పర సహకారంతో సమస్యలు శాంతియుతంగా పరిష్కారం అవుతాయని ఆయన వివరించారు.న్యాయశాఖ అందిస్తున్న ఈ ప్రత్యేక అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్...

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దుబ్బాక మున్సిపాలిటీ 10వ వార్డు పరిధిలో తాజా మాజీ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య తల్లి కూరపాటి నాగమణి (90) అనారోగ్యంతో మరణించడం జరిగిన సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.దుబ్బాక మండల పరిదిలోని చీకోడ్ గ్రామంలో మాజీ సర్పంచ్ పోగుల ప్రతాప్ కొడుకు సురేష్ (45) కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగిన. సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక వారిని పరామర్శించారు.అక్బర్పేట్ భూంపల్లి మండల పరిదిలోని చిన్న నిజాంపేట్ గ్రామంలో మాజీ ఎంపిటీసీ ఎల్లా గౌడ్ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక వారి కుటుంబ సభ్యున్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి దుబ్బ రాజా గౌడ్,మహేందర్ గౌడ్,శ్రీను,బిక్షపతి,మహిపాల్,వీరయ్య,మల్లేశం, ప్రశాంత్ , స్వామి, కనకయ్య,మల్లాయిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాములు,పరుశు రామ్,కామోజీ అనురాధపోగుల రాజు,మల్లాయిపల్లి వెంకట్ స్వామి, పరుశురామ్,దుబ్బాక మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ,సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, మల్లాయిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాములు,శ్రీనివాస్ రెడ్డి,కోలా వెంకట్ స్వామి, పరుశురామ్,కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయంలో అద్భుత ఫలితాలు

**రామాయంపేట మేజర్ న్యూస్**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే రైతులు తక్కువ ఖర్చుతో, తక్కువ శ్రమతో అధిక దిగుబడులు సాధిస్తూ అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్ తెలి పారు. మంగళవారం రామ యంపేట మండలం, దామరచెరువు గ్రామ శివారులో రైతు శ్రీధర్‌రావు పొలంలో నానో యూరియా డ్రోన్ పిచికారీ అవగాహన కార్యక్రమం మరియు క్షేత్ర ప్రదర్శనను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంప్రదాయ యూరియాలో కేవలం 30% నత్రజని మాత్రమే పంటకు అందుతుంది, మిగతా పోషకాలు నీటిలో కలిసిపోవడం లేదా గాలికి ఆవిరైపోవడం వల్ల రైతులు ఎక్కువ మోతాదులో ఎరువులు వాడాల్సి వస్తుందని తెలిపారు.ఒక అర లీటర్ నానో యూరియా = ఒక 45 కిలోల యూరియా బస్తా సమానమని, దీని వాడకం ద్వారా ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని చెప్పారు.నానో యూరియా వినియోగంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ విస్తృత ప్రచారం చేపడుతోందని, రైతులు ఈ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.అదేవిధంగా, డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై మాట్లాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పిచికారీకి ఎకరాకు సుమారు 200 లీటర్ల నీరు, రెండు గంటల సమయం, ఇద్దరు కూలీలు అవసర మవుతుందని, అలాగే రైతులు నేరుగా పురుగుమందుల ప్రభావానికి గురై దీర్ఘకాలిక వ్యాధులు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని తెలిపారు.డ్రోన్ పిచికారీ విధానంలో కేవలం 10 లీటర్ల నీటితో 8 నిమిషాల్లో ఒక ఎకరం పిచికారీ పూర్తవుతుందని, ఇది శ్రమను తగ్గించడంతో పాటు చీడపీడల నియంత్రణలో అత్యంత సమర్థవంతమైన పద్ధతిగా ఉపయోగపడుతుందని వివరి ంచారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సహాయ సంచాలకులు రాజ నారాయణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీనివాస్, ప్రవీణ్, ఇఫ్కో ప్రతినిధి చంద్రబాబు నాయుడు, ప్రాథమిక సహకార సంఘం సీఈవో నర్సింలు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.




## నేటి మొక్కలు రేపటి వృక్షాలు

**సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్:**

నేటి మొక్కలే రేపటి వృక్షాలు అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ సూచించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక ఉద్యోగి ఒక మొక్క, ఏక్ పెడ్ మాకే నామ్(తల్లి పేరున ఒక మొక్క) కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని భావితరాలకు మంచి ఆక్సిజన్ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీను, ఎస్సై రాజేష్, ఏఎస్ఐ పరమేశ్వరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళోజికి ఘన నివాళి....



**దుబ్బాక మేజర్ న్యూస్:**
ప్రజాకవి స్వర్గీయ కాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం దుబ్బాక పుర కార్యాలయంలో పుర కమిషనర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక మేనేజర్ శ్రీనివాస్ సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ ని కలిసిన బిజెపి జిల్లా కార్యదర్శి.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



భువనగిరి పార్లమెంట్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామ మాజీ ఎంపిటిసి కూరెళ్ళ రాజు గౌడ్ మంగళవారం తమ నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరిఒచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాగే ప్రజాసేవలో కొనసాగుతూ ప్రజలకు ఉన్నత సేవలు అందించి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. తనతోపాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండల కేంద్రం తో పాటు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఏక్ పెడ్, మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఉద్యోగి ఒక మొక్కను నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఎంపీడీవో రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామపంచాయతీ నర్సరీ నుండి మొక్కలు పంపిణీ చేసి పాఠశాలలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇంటి వద్ద కానీ ఇతర ప్రదేశాల్లో మొక్కలు నాటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంపీడీవో తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**
దూల్మిట్ట మండల ఇంచార్జ్ ఎంపీడీవో వీర రాజు పనితీరుపై జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల ఓటర్ జాబితా పై నిర్వహించనున్న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించకుండా నిర్వహించినట్టు ఉన్నత అధికారులకు రిపోర్ట్ పెట్టడంతో ఇన్చార్జి ఎంపీడీవో వీర రాజు పనితీరుపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పై స్థాయి జిల్లా అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి తనకు పని భారం ఎక్కువైతే ఆ అధికారి చేయలేని పరిస్థితిలో ఉంటే వేరే అధికారికి బాధ్యతలు అప్పగించాలని జిల్లా అధికారులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశించారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**మద్దూరు/మేజర్ న్యూస్....**
మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఏలూరి సాయిరాం కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని తల్లి బాలమ్మకు తాను అండగా ఉంటానని అధైర్య పడవద్దని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. అనంతరం మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన శతాధికా వృద్ధురాలు కవ్వం బుచ్చమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బి ఆర్ ఎస్ మద్దూర్ దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శనిగారం సత్యనారాయణ, బి ఆర్ ఎస్వీ మద్దూర్ మండల అధ్యక్షులు పోతుగంటి రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు




**చేర్యాల మేజర్ న్యూస్.**
చేరియల్ మండలం కడవేరుగు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కాళోజీ యువత, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వేడుకల ప్రారంభంలో కాళోజీ చిత్రపటానికి పాలాభిషేకం చేయబడింది, దీని ద్వారా కాళోజీ స్మృతిని గౌరవించారు. తర్వాత విద్యార్థులు, ఉపాధ్యాయులు కాళోజీ జీవిత స్ఫూర్తి, సమాజంలో ఉపాధ్యాయుల పాత్రపై ప్రసంగాలు చేశారు. కాళోజీ రచనలు, భాషా గౌరవం, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిని యువతకు తెలియజేసే సరైన వేదికగా నిలుస్తాయి అని కాళోజీ యూత్ సభ్యులు ఏవిధంగా ఈ వేడుకలు భవిష్యత్ తరాలకు ఆదర్శంఅవుతాయన్నదాన్ని ,భాషాభిమానాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళోజీ యూత్ సభ్యులు,పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంపర్క్ అభియాన్ యోజన కార్యక్రమం



**చేర్యాల:**
సంపర్క్ అభియాన్ యోజన బిజెపి కార్యక్రమంలో భాగంగా చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామం లో మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించి రాబోయే స్థానిక ఎన్నికల గురించి చర్చించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య ,మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేయడం జరిగింది పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు ,మన్నె సత్యవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, నాయకులు మడికొండ శ్రీనివాసరావు,గోపాల్ రెడ్డి, కుర్రారం బాల నర్సయ్య ,అప్పాల బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఫంగ సిద్ధి లింగం, మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి,మండల కార్యదర్శులు గంధాల సత్యనారాయణ, పోలోజు రవి చారి, పట్టణ కార్యదర్శి వెలగల వినయ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు యాసరేణి లక్ష్మీపతి, బూత్ అధ్యక్షులు చల్లా బాల్ రెడ్డి , కాసుల మల్లేశం, జాలిగామ రమేష్, మారబోయిన మహేష్, కిరణ్, గుంటి రాములు, కేతోజి సాయి కుమార్ చారి, చిన్నమల్ల రాజు, ఖాతా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**



మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించి ఆరోగ్య జనగామగా తీర్చేదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. ఇందులో భాగంగా మద్దూర్ దూల్మిట్ట మండలాల్లోని గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని దీనికోసం శాయశక్తుల కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సాయం అందించడంతోపాటు నిమ్స్ లాంటి దావకానాల లో మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి లను ఇప్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తన సొంత నీలిమ ఆస్పత్రిలో ప్రతిరోజు ఎంతోమందికి ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మద్దూరు మండలంలోని రోడ్లన్నీ దెబ్బతిన్నాయని రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి సీతక్కని కోరినట్లు తెలిపారు. ప్రధానంగా మద్దూరు మండల కేంద్రంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు ప్రమాదంతో గాయపడిన తాను నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో త్వరగా కోలుకున్నారని అన్నారు. 20 నెలల వ్యవధిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్టు తెలిపారు. అంతకుముందు ప్రమాదవశాత్తు గాయపడిన అనంతరం తొలిసారిగా మద్దూర్ మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేత, పిఎసిఎస్ చైర్మన్ నాగిల్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, తహసిల్దార్ ఏజి రహీం, ఎంపీడీవో రామ్మోహన్, తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, బి ఆర్ ఎస్ మద్దూర్, దూల్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, బర్మ రాజ మల్లయ్య, బి ఆర్ ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జంగిటి కమలాకర్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన కీసర స్వామి...

**దుబ్బాక మేజర్ న్యూస్:**



శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వారి సహకారంతో దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించడం జరిగిందని కిసార స్వామి అన్నారు. అదేవిధంగా చిన్నారులకు ఎదురయ్యే దంత సమస్యల మీద అవగాహన కల్పిస్తూ ఉచిత ట్రీట్మెంట్ అందించడం జరిగిందని తెలిపారు. చిన్నారులు భవిష్యత్తులో దంత సమస్యల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండడానికి మంచి నడవడిక అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు చాక్లెట్స్ గుట్కా పాన్ చెడు వ్యాసానాలకు బానిస కాకుండా ఉండాలని అన్నారు. దాదాపు ఈ యొక్క వైద్య శిబిరంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ హెల్త్ క్యాంపు సహకరించిన శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సిబ్బందికి పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం లైబ్రరీ విద్యార్థులు పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాల అమలుల్లో బ్యాంకుల పాత్ర కీలకం.

## అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్స్ సమావేశం..

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**




ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్న సంక్షేమ పథకాలకు బ్యాంకు రుణాల పంపిణీ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని బ్యాంకు కంట్రోలర్ల, ప్రభుత్వ అధికారులతో ఎల్డిఎం నర్సింగరావు కన్వీనర్ గా వ్యవహరించి 2025 మూడవ త్రైమాసికానికి సంబంధించిన డిసిసి డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. కింద రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్న పీఎం జెడివై, పి ఎం జె జె వై, పి ఎం ఎస్ బి వై, ఏపీ వై పథకాలలో ప్రజలు అత్యధిక సంఖ్యలో చేరాలా చూడటం, మహిళా శక్తి రుణాలకు బ్యాంకర్లు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జూన్ 2025 నాటికి పంట రుణ లక్ష్యం 617.63 కోట్లు కాగా ఇప్పటివరకు 75.57% రుణాలు పంపిణీ చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు వ్యవసాయ రుణాలు 11 52.92 కోట్లు కాగా 68.61% రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు మొత్తం ప్రాధాన్యత రంగ రుణాలు 25 31.39 కోట్లు బాగా 96.58% రుణాలు పంపిణీ చేసినట్లు మొత్తం అడ్వాన్సులు 54 51. 81 కోట్లు కాగా ఇప్పటివరకు 93.42% పంపిణీ చేసినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. జి జిల్లాలో గృహ రుణాలు, విద్య రుణాలు ఎమ్ ఎస్ ఎం ఈ రుణాలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించారు వారి వ్యాపార పరిమితులు లక్ష్యాలు మరియు విజయాలను ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ఏజీఎం చేతన్ కోరిక అన్ని బ్యాంకర్లకు కేటాయించిన గ్రామాల్లో జనరక్ష పథకాలపై ప్రచారాన్ని నిర్వహించాలని ఈ పథకాలు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి అత్యధిక సంఖ్యలో ప్రజలు ఈ పథకాలలో చేరి లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రి బికేవైసీ,అన్ ఆపరేటివ్ ఖాతాల గురించి ఖాతాదారులకు సమాచారం అందజేయాలన్నారు. ఈ సందర్భంగా నాబార్డ్ ఏజీఎం ఎంవీ కృష్ణ తేజ అన్ని బ్యాంకర్లకు వ్యవసాయ మౌలిక సదుపాయాల రుణాలు కేసీసీ, పశుసంవర్ధక శాఖ, మత్స్యకార రుణాల కింద అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ రుణాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో శ్రీనివాస్ శ్రీనివాస్ , ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల అధికారులు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి జెడ్పి సీఈఓ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**కల్హేర్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ మాసంపల్లి గ్రామానికి చెందిన గోజల దామోదర్ రెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనారు.

# మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ....

**దుబ్బాక మేజర్ న్యూస్:**




మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని దుబ్బాక పుర కమిషనర్ కే.రమేష్ కుమార్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం దుబ్బాక పట్టణ శివారులోని దుంపలపల్లికి వెళ్లే చెరువు కట్ట రహదారిపై నిర్వహించిన నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద (ఏక్ పెడ్ మాకే నామ్) కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పురపాలికలో విధులు నిర్వహిస్తున్న 100 మందికి పైగా ఉద్యోగులు సిబ్బంది ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటి వాటికి ట్రీ గార్డులను అమర్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురపాలికలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇతర కార్యాలయాల్లో నేడు నాటేందుకు అవసరమైన మొక్కలను పురపాలిక కార్యాలయం నుంచే పంపిణీ చేశామన్నారు. మొక్కలతోనే మానవ మునగడ సాధ్యమవుతుందని చెట్టే జీవరాశి మనుగడకు ఆధారమని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి వార్డు అధికారులు మెప్మా ఆర్పీలు పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి జయంతి వేడుకలు కవికి నివాళులర్పించిన జిల్లా అధికారులు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**



కళ, సాహిత్యం, సామాజిక న్యాయం కోసం కాళోజి చూపిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని, డి ఆర్ ఓ పద్మజారాణి అన్నారు .వెనుకబడినతరగతుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ రాణి కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా డిఆర్ఓ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి కాళోజి తెలుగు సాహిత్యాన్ని కొత్త దిశగా మలిచారని, కాళోజి రచనలు ప్రజలకు చైతన్యం నింపాయని తెలిపారు. ఆయన జీవితం సాదాసీదాగా ఉన్నా ఆయన ఆలోచనలు మహత్తరమని,కాళోజి మాటలు ప్రజల మనసులను కదిలించే శక్తి కలిగినవని అన్నారు. కవిత్వాన్ని ప్రజల సమస్యలతో మేళవించి సాహిత్యాన్ని ఒక ఉద్యమంగా మార్చిన వ్యక్తి కాళోజి మాత్రమేనని వివరించారు. సాహిత్యం తరతరాలను చైతన్యపరుస్తుందని, ఆలోచనలు ఈనాటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. కవిత్వం కేవలం సాహిత్యానికే పరిమితం కాకుండా, సమాజ మార్పుకు దారితీసే మార్గదర్శక శక్తిగా ఉన్నదని పేర్కొన్నారు. కళ, సాహిత్యం, సామాజిక న్యాయం కోసం కాళోజి చూపిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు,యువత కాళోజి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడినతరగతుల శాఖ అధికారి జగదీష్ , అధికారులు, సిబ్బంది, సాహితీ ప్రేమికులు, ఉద్యోగ సంఘాలపాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

కాలాన్ని ఆయుధంగా మార్చుకొని తన కవిత్వం రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు అని కోహిర్ మండల తహసీల్దార్ సుప్రియ, డిప్యూటీ తహసీల్దార్ వర ప్రసాద్ అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణ రావు 111వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాళోజీ రావు స్ఫూర్తితో ముందుకు నడువాలని సూచించారు. రచనలతో ప్రజలను జాగృతం చేసిన గొప్ప కవి గుర్తు చేశారు. బ్రతుకు ఇచ్చిన భాష తెలంగాణ యాస పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థల పరిశీలన

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం స్థల పరిశీలన చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.20 గుంటల స్థలాన్ని కేటాయించామని హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులకు అప్పగించడం జరిగింది. త్వరలో టెండర్లను పూర్తిచేసుకుని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ధర్మారం డాక్టర్ హరిప్రియ,సాయి కృష్ణ,సర్వేర్ ప్రశాంత్, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పంజా మహేందర్, కొమురయ్య,ఉన్నారు.

## ఆకట్టుకున్న కళా ఉత్సవ్ పోటీలు

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఆకట్టుకున్నాయి. 9 నుంచి ఇంటర్ వరకు ప్రభుత్వ రంగ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన నృత్యం, పేయింట్, నాటి కలు, ఉపన్యాసం, గానం తదితర పోటీలలో విద్యార్థులు వారి ప్రతిభను కనబర్చారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వెంకటేశం, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సంపత్రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. %×

## డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో దొంతినేని రేణుక వ్యవసాయ పొలంలో పది ఎకరాల వరి పంటకు డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడడం వల్ల వరి పంటకు మంచి ఫలితాలను ఇస్తుందని రైతుకు శ్రమ తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత ,మౌనిక, పాల్గొన్నారు.




## జూల సిద్ధిరాములకి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు



**కొల్చారం మేజర్ న్యూస్.......**

కొల్చారం మండలం కేంద్రంలోని కొంగోడు గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాల సిద్ధిరములు జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకోవడం అయన కష్టపలితమే, అయన గురూభోదలో చదువుకున్న చదువు గురువుకి దక్కింది గణమైన పురస్కారం, ఆయన వృత్తి విద్యలో మెలుకువ నాతోటి విద్యార్థులు కూడా భవిష్యత్తులో సంపూర్ణంగా సరస్వతి దేవి కృప కటాక్షం తో విద్యార్థులకు భవిష్యత్తలో మాలాంటి ఉపాధ్యాయుల నీడలు పడాలని మనస్ఫూర్తిగా కోరుకునే ధృక్పతం నాది అని ప్రధానోపాధ్యాయులు జాల సిద్ధిరాములు తెలియజేశారు.గ్రామ యువత యన్నరం యాదగిరి మాట్లాడుతూ విద్యార్థి దశనుండి వచ్చిన సర్వేపల్లి రాధాకృషన్ రాష్ట్రపతి అయ్యారు, ఉపాధ్యాయుని భోధనతో ఈ స్థాయికి ఎదిగిన అని సర్వేపల్లి రాధాకృష్ణన్ అయన పలికిన మాటలని గుర్తుచేశాడు. గ్రామా యువత సాలె సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశలో వికారంగా ఉన్న విద్యార్థని ఒక మంచి ఆకారగా మార్చేది ఒక గురువే, ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యయులు విద్యార్థులతో ఫ్రెండ్లీ ఆటిట్యూడ్ తో భోధన చేస్తున్న విషయం ఒక విద్యార్థి తండ్రిగా ఈ బోధన గమనించి క్వాలిటి విద్య ఇక్కడ ఉందని ఆనందపడ్డ విషయం ఈ సమావేశం లో తెలియచేశారు. పాఠశాల సమస్యలను పిల్లల తల్లి తండ్రి పట్టించుకోని సమస్యలని వెలికి తీసి విద్యార్థుల తల్లీదండ్రులు అందరూ కలిసి పరిష్కరిస్తే విద్యార్థుల అభివృద్ధి భవిష్యత్తు ప్రగతి పథంలో ఉంటుందని తెలియచేశారు. యువత రామకృష్ణ మాట్లాడుతూ పని చేసి వెళ్లిపోయిన ఉపాధ్యాయునికి అదేవిధంగా పని చేస్తున్న ఉపాధ్యాయునికి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం రావడం వెన్నలాంటి పరువు వెన్నలాంటి ప్రతిష్ట అని ఆనందం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర ప్రసాద్, మరియు కాజా సార్, అంగన్వాడీ టీచర్ మంజుల మరియు భార్గవి గ్రామ యువత వంజరి ఏగొండ, యాన్నారం యాదగిరి, సాలె సత్యనారాయణ, కుకునూర్ రామకృష్ణ, ఎడ్ల కుమార్, సిఎ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ 320 మల్టిపుల్ ఉత్తమ కార్యదర్శిగా ఏలేటి రాజశేఖర్ రెడ్డి



**రామాయంపేట మేజర్ న్యూస్**

రక్త అవయవ దానాలపై సంపూర్ణమైన అవగాహన కల్పించాలని, ముఖ్యంగా మారుమూల గ్రామాలలో యువత కు అవగాహన కల్పించే సేవా కార్యక్రమాలను చేపట్టాలని లయన్ హనుమండ్ల రాజిరెడ్డి మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ అన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ కొంపల్లి కె.వి.ఆర్ కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని అవార్డుల ప్రధానోత్సవంలో అన్నారు. రాష్ట్రంలోని 320 ఏ, బి, సి,డి, ఈ, ఎఫ్, జి, హేచ్, 8 లైన్స్ జిల్లాల్లో గల లయన్స్ సభ్యులలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులను ప్రధానం చేస్తూ అన్నారు. కాగా రెండున్నర దశాబ్దాలుగా రక్త,అవయవ దానాల అవగాహనకు విశేష కృషిని గుర్తిస్తూ రాజశేఖర్ రెడ్డిని 2024-2025 సంవత్సరానికి గాను లయన్స్ మల్టిపుల్ 320 నుండి ఎంపిక చేసినట్లుగా తెలిపారు.సోమవారం సాయంత్రం హైదరాబాదులోని కె.వి.ఆర్ కన్వెన్షన్, కొంపల్లి లో తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ సమ్మేళనంలో 8 జిల్లాల నుండి ఉత్తమ సేవలందించిన వారిని అవార్డులతో సన్మానించడం జరిగింది....ఈనాడు సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రక్త, అవయవాదానాల అవగాహనకు కృషి చేయవలసిన అవసరం ఎంతో ఉందని లయన్స్ ఇండియా ప్రతినిధి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు... లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ ఫిబ్రయిషీయో అలివేరా రూపొందించిన కార్యక్రమాలలో రక్త, అవయవ దానాల ఆవశ్యకత కూడా ఒకటని లయన్స్ కానిస్టిట్యూషన్ ఏరియా లీడర్ లయన్ ఆర్.సునీల్ కుమార్ అన్నారు... సంవత్సర కాలంలో లయన్స్ జిల్లా 320డి లో అన్ని వర్గాలకు, ఆర్తులకు ఎన్నో రకాల సేవలను అందించామని, అవసరం ఉన్నవారికి ఆపద సమయంలో రక్తమును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే అవయవ దానము మరియు శరీర దానం లకు పలువురు ముందుకు వచ్చారని లయన్స్ గవర్నర్ నగేష్ పంపాటి తెలిపారు. లయన్ ఏ. అమర్నాథ్ రావు నూతన గవర్నర్, లయన్ ఎం. విజయలక్ష్మి, జిల్లా మొదటి వైస్ గవర్నర్, లయన్ డి. నరసింహారాజు జిల్లా రెండవ వైస్ గవర్నర్ పలు జిల్లాల నుండి వచ్చిన లయన్స్ గవర్నర్లు మాజీ గవర్నర్లు, గ్యాట్ లీడర్లు, వివిధ జిల్లాల నుండి వచ్చిన అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.... రక్త అవయవ దానాల అవగాహనకు సామాజిక మాధ్యమాలలో మరియు పత్రికలలో ప్రత్యేక కృషి చెయ్యడానికి సహకరిస్తున్న పాత్రికేయ సోదరులకు, అధికారులకు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మొక్కలు నాటాలి.....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

భవిష్యత్తు తరాలకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం కోసం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఎంపీడీవో రాంప్రసాద్ ఎంఈఓ బచ్చల సత్తయ్య ఏవో గోవిందరాజు,ఉపాధ్యాయులు సిబ్బందితో కలిసి మంగళవారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఎంఈఓ మాట్లాడుతూ ఏక్ పేడ్ మాకే నామ్ నినాదంతో ఒక ఉద్యోగి ఒక మొక్క నాటాలని కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.జీవితంలో ప్రకృతికి చేసిన అందమైన కానుకగా నిలుస్తుంది.రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి,వర్షాలు కురవడం,చల్లని వాతావరణాన్ని అందించడమేనని అన్నారు.